తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
పేజీలు : 08
శుక్రవారం
08 ఆగస్ట్ 2025
Follow :



# ఢిల్లీకి అక్రమంగా గంజాయి

- ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా బోర్డర్ నుండి తెలంగాణా ? మీదుగా..
- అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్
- 65 లక్షల విలువ చేసే 250 కిలోల గంజాయి, రెండు కార్లు స్వాధీనం
- చిట్యాల పీఎస్ వివరాలు వెల్లడించిన నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి

మెయిన్‌లో..

# మోడల్ స్కూల్లో విద్యార్థులకు పాఠాలను బోధించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుదపరిసరాల పరిశుభ్రత పాటించాలి

మెయిన్‌లో..



# టేకులపల్లిలో పిడుగులతో.. భారీ వర్షం



మెయిన్‌లో..

# పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి

**దమ్మపేట ఆగస్టు 7 (జనం సాక్షి):** దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామం బైపాస్ రోడ్డు శివారులో పేకాట ఆడుతున్నరని పక్కా సమాచారంతో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సిబ్బందితో పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారు ఈ క్రమంలో పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు.వారి దగ్గర నుండి 2,800 రూపాయల నగదు,రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీన పరుచుకున్నారు,మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు,దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరిగిందని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పేకాట,కోడిపందాలు వంటి జూద స్థావరాలు నడిపిన,నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ

# గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలి

## కమిషనర్ అరిగెల సంపత్ కుమార్



**కల్లూరు ఆగస్టు 07(జనం సాక్షి) :**

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు అవగాహన కల్పించాలని మున్సిపాలిటీ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లకు సీజనల్ వ్యాధులునియంత్రణ, పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత,గ్రామాల్లో నెలకొన్న సమస్యల గుర్తింపు, తదితర అంశాలపైఅవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో పారిశుధ్య నిర్మూలన పనులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వార్డుల్లో డ్రైనేజీ సమస్య చెత్త తొలగించడం రోడ్లపై గోతులు పడి నీళ్లు నిలుస్తున్నాయని తదితర సమస్యలు కమిషనర్ దృష్టి తీసుకువచ్చారు.మున్సిపాలిటీ 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ గుండపునేని రామారావు, హెచ్ ఈ ఓ, మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్వాడి, ఆశ ,ఏఎన్ఎం వర్కర్లు పాల్గొన్నారు.



# తుంగతుర్తిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



వంద పడకల ఆసుపత్రి, కస్తూర్బా పాఠశాల, తాసిల్దార్ కార్యాలయం, పెస్టిసైడ్ ఎరువుల దుకాణంలో పరిశీలన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

మెయిన్‌లో..

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**చౌటుప్పల్ ఆగస్టు 7 (జనంసాక్షి)** :జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలో క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ చేనేత కళాకారులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలన్నారు. స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించడం వల్ల గ్రామీణ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్, కోశాధికారి మసరం యాదగిరి, రీసెంట్ చంద్రారెడ్డి, స్వామి తడక నరసింహ, జిల్లా బిక్షం, కర్ణాటక పిల్లలమర్రి అశోక్, గోశిక కరుణాకర్, విడం కైలాసం, రామకృష్ణ, బాష్పాల జగదీష్, గంజి రవి, గోశిక రవి, లోక విష్ణు, రావుల ముత్యాలు, వెంకట నరసయ్య పాల్గొన్నారు.

## మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలి



**చౌటుప్పల్ ఆగస్టు 7 (జనంసాక్షి) :** మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని ఎక్సైజ్ సీఐ బాలాజి నాయక్ అన్నారు. మండల పరిదిలోని ఎస్.లింగోటం గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో సొంత భూమిలో పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం వన మహొూత్సవాన్ని పురస్కరించుకుని మొక్కల ఈత చెట్లను నాటి నీళ్లు పోశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ చెట్ల సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీతా సహకార సంఘం అధ్యక్షుడు ఎర్ర జంగయ్య గౌడ్, శివకృష్ణ, ఎం.శంకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి బి. జ్యోతి, ఈశ్వర్, శ్రీశైలం, బోడిగే ఆనంద్ గౌడ్, ఎర్ర విక్రం,చేవెళ్ల శివకృష్ణ,రాచకొండ నరసింహ,గంగాపురం గంగాధర్, పల్చం దశరథ్, గంగాపురం వెంకటేశం, బాలగోని వెంకటేశం,ఫీల్డ్ అసిస్టెంట్ కలమ్మ పాల్గొన్నారు.

## అవయవ దానం..పవిత్ర ఆశయం



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జాతీయ అవయవ దాన పక్షోత్సవాలలో భాగంగా సూర్యాపేట స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆరోగ్య శాఖ విశ్రాంత అధికారి శ్రీరాములు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పందన అవయవదాన సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్టకోల కోటయ్య మాట్లాడుతూ ఉన్నత ఆశయంతో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు నేత్రదానం, అవయవ దానం చేయడంతో మానవ జన్మకు సార్ధకత లభించినట్లు అవుతుందన్నారు.సామాజిక ప్రయోజనం గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి హెచ్.పిచ్చిరెడ్డి, న్యాయవాదులు డి.నారాయణ, కె.లింగయ్య, మిలిటరీ ప్రతినిధి లక్ష్మీ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, డి.మల్లయ్య, ఎస్.రమేష్ సువెన్ సంస్థ వీరయ్య పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం



**చింతలపాలెం(జనంసాక్షి)** : సూర్యాపేట జిల్లా,చింతలపాలెం సెక్టర్ లోని చింతలపాలెం గ్రామపంచాయతీ నందు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి అతిధులుగా ఎంపీడీఓ భూపాల్ రెడ్డి,ఏపీఎం శేషయ్య పాల్గొని తల్లిపాల విశిష్టత గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు,ఒక ఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు,హెల్పర్లు పాల్గొన్నారు.

## బోధిధర్మ యోగ ఆధ్వర్యంలో సి.పి.ఆర్ ద్వారా ప్రధమ చికిత్సపై అవగాహన

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 6(జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుండె పోటు వస్తే రోగులకు అందించాల్సిన చికిత్స పై సిపిఆర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి హాజరై యోగా సభ్యులకు సిపిఆర్ చికిత్స విధానం గుండె పోటు వస్తే మనిషికి చేయవలసిన ప్రాథమిక చికిత్స చిన్నపిల్లల్లో గుండెపోటు వస్తే ఏ విధంగా సిపిఆర్ చేస్తారో అనే విషయాలపై అవగాహన నిర్వహించారు. అనంతరం డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ నిరంతరం యోగ వ్యాయామం చేయడం ద్వారా గుండెపోటు నివారించవచ్చని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ డాక్టర్ సీత భాస్కర్, యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్య కాశీనాథ్, ఆరోగ్య కార్యకర్త లక్ష్మణబాబు, సంస్థ ఉపాధ్యక్షులు కొయ్యడ లింగస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల రామ కృష్ణ, సహాయ కార్యదర్శి రణం రాజశేఖర్, దోర్నాల బాలరత్నం, కోశాధికారి



కొండమడుగు మల్లేష్, ప్రచార కార్యదర్శి సిరిమల్లె పరమేష్,, సంస్కృతిక కార్యదర్శి వనం వెంకటేష్, యోగ ఆర్గనైజర్ భామండ్ల రాజు,కార్యవర్గ సభ్యులు విడం విష్ణు,సీత జగదీశ్వర్, కటిక ఐలయ్య సభ్యులు చింతకింది కిరణ్, కేమ విష్ణుమూర్తి,చిలువేరు బాలనరసింహ, జింకల యాదగిరి, సీత కృష్ణ, గోశిక విష్ణు, ధరావత్ బాలాజీ, సురకంటిబలరెడ్డి, పాల్గొన్నారు.

## పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

- **మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 7(జనంసాక్షి):** భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా భూదాన్ పట్టణ కేంద్రంలోని భావనరుషి పేట అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల యొక్క ఆవశ్యకతను మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి వివరిస్తూ.. శిశువులు, చిన్న పిల్లల ఆరోగ్యం శ్రేయస్సును నిర్ధారించడానికి బ్రెస్ట్ పిడింగ్ అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటని తెలిపారు. తల్లి పాలివ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకమని, ఇది పిల్లల సంరక్షణలో కీలకమైన అంశంగా మారిందని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు సరైన పోషకాహారం తల్లిపాలు శిశువులకు అవసరమైన అన్ని పోషకాలు, విటమిన్లు, ఖనిజాలను అందిస్తుందని, తల్లిపాలు శిశువులను ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడే ప్రతిరోధకాలను కలిగి ఉంటాయని రోగనిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం తల్లి, బిడ్డ మధ్య బలమైన బంధాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. మెదడు అభివృద్ధికి మద్దతు ఇస్తుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం అభిజ్ఞా అభివృద్ధికి మద్దతు ఇస్తుందని మరియు ఐక్యూ స్కోర్‌లను మెరుగుపరుస్తుందని, వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, తల్లిపాలు ఇవ్వడం మధుమేహం, ఊబకాయం, కొన్ని క్యాన్సర్‌ల వంటి వ్యాధుల తక్కువ ప్రమాదంతో ముడిపడి ఉంటుందని అన్నారు. శిశువులు, చిన్న పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధికి తల్లిపాలు చాలా అవసరమని, పెరగడానికి, వృద్ధి చెందడానికి అవసరమైన పోషకాలు, ప్రతిరోధకాలను అందిస్తుందని అన్నారు.



తల్లిపాలను ప్రోత్సహించడం ద్వారా, మేము శిశు మరణాల రేటును తగ్గించడంలో, ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో, పిల్లలు మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇవ్వగలమని అన్నారు. అందరు తల్లులు తమ పిల్లలకు మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వాలని, రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు తల్లిపాలు ఇవ్వడం, పరిపూరకరమైన ఆహారాలతో పాటు కొనసాగించాలని మేము ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి తల్లులు శిశువుల ఆరోగ్యం, శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి కలిసి పనిచేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జానకి, లక్ష్మణ్ బాబు,ఆశా కార్యకర్త మమత, అంగన్వాడి టీచర్ ఉమారాణి, ఆయా, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# రైతులకు చట్టాలపై అవగాహన అవసరం

- **సునీల్**

**చింతపల్లి, ఆగస్టు 07(జనంసాక్షి) :** రైతులకు చట్టాలపై అవగాహన అవసరమని తెలంగాణ వ్యవసాయ, రైతుకమిషన్ సభ్యుడు, భూ చట్టాల నిపుణుడు సునీల్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో సునీల్ మాట్లాడుతూ, దళారీ వ్యవస్థ పూర్తిగా నిర్మూలించబడినప్పుడే నిజమైన సాగు న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, నాణ్యతలేని విత్తనాలు, ఎరువుల మోసాలు, మార్కెట్లో అన్యాయం, పంటల బీమా వంటి కీలక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో పలు దేశాల్లో భూ చట్టాలను సమర్థంగా వినియోగిస్తూ రైతులు లబ్ధి పొందుతున్నారని, అలాంటి అవగాహన మన రైతులకూ ఉండాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో 200కుపైగా భూ చట్టాలు ఉన్నాయనీ, అవన్నీ రైతులకు ఉపయోగపడేలా అవగాహన కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో బి. హరి వెంకట ప్రసాద్ ,చైర్మన్ కోదండ రెడ్డి, రైతు



సంక్షేమ కమిషన్ భూదాన్ బోర్డు మాజీ చైర్మన్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు గున్న రాజేందర్ రెడ్డి,అడ్వకేట్స్ జీవన్ ,అభిలాష్ , మల్లేష్ , ప్రవీణ్, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,మండల వ్యవసాయ అధికారి పి శ్రావణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, మధు, నరసింహ, అనంత లక్ష్మి, శ్రీలత, ప్రియాంక రైతుల పాల్గొన్నారు.

## వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** కాసరబాద్ రోడ్డులో గల అపూర్వ దివ్యాంగుల పాఠశాలలో వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా రక్షా బంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ అందజేశారు.దివ్యాంగులైన విద్యార్థులకు శ్రద్ధతో విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి, వంట వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహకరిస్తామని, విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ పిల్లలకు చేసే సేవ సాక్షాత్తు భగవంతుడికి చేసే సేవేనని యజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు.ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి మాట్లాడుతూ ఈ విద్యార్థులలో పట్టుదల, శ్రమించే మనస్తత్వం పెంపొందిస్తూ దేశానికి, సమాజానికి సేవచేసే స్థాయిలో ఉపాధ్యా




యులే నిలుపాలని కోరారు.అందుకు కావాల్సిన సహకారాన్ని తమ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు మదనాచారి, పచ్చిపాల శ్రీనివాస్, శేరి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కళాశాలను ఆకస్మిక

## తనిఖీ చేసిన ఇంటర్ విద్యాశాఖాధికారి



**బూర్గంపహాడ్ ఆగష్టు 07 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థులను ఉద్దేశించి ప్రతిరోజు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని, ప్రతి విద్యార్థి అత్యుత్తమ మార్కులు సాధించే విధంగా చదువుకోవాలని, కాంపిటీషన్ పరంగా ఫిజిక్స్ వాలా, క్లాటు, క్లాసులను క్రమం తప్పకుండా ఆన్లైన్లో చూసి నీట్, జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనబరచాలని, విద్యార్థులకు పలు అంశాలు పైన పలు సూచనలు చేశారు. తదుపరి అధ్యాపకులతో సమావేశమును ఏర్పాటు చేసి కళాశాల రికార్డులను తనిఖీ చేసి, సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు పెరిగినందుకు కృషిచేసిన ప్రధానాచార్యులను, కళాశాల సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల యుడిఐఎస్ఈ, అపార్‌లలో విద్యార్థుల వివరాలు తప్పులు ఉంటే సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధ్యాపకులు ప్రతి విద్యార్థి హాజరుశాతం పెరుగుదల గురించి ప్రయత్నం చేయాలని, ఫిజిక్స్ వాలా క్లాట్ క్లాసులను తప్పనిసరిగా నిర్వహించాలని, టైం టేబుల్ ప్రకారం క్లాసులు తీసుకోవాలని, కావున ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా నియమ నిబంధనలు, పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి చీన్యా, అధ్యాపక బృంధం అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ వికాసం సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం



**చింతకాని , ఆగష్టు 07(జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు పిలుపుమేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచన మేరకు చింతకాని మండల పరిధిలోని గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాలు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే చింతకాని మెయిన్ సెంటర్ లో 83, 84 బూతులలో కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా సీనియర్ నాయకులు జ్వాల నరసింహ రావు, మందడపు సుబ్బారావు మాట్లాడుతూ మన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గత 11 ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి, మారుమూల పల్లెటూర్లు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పార్టీ కార్యకర్తలు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వాళ్ళని చైతన్య పరచాలని రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామాలలో వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా,జడ్పిటిసిలుగా పోటీ చేయాలనే అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు కోరిపెల్లి శ్రీను,అనగాని రామారావు,సిద్దుమియా చెన్నూరి నాగచారి, ప్రధాన కార్యదర్శి గోధ మంగయ్య,ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, వలను కొండ నరసింహారావు, రామకోటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగారం సెక్టార్లో తల్లిపాల వారోత్సవాలు



**టేకులపల్లి, ఆగస్టు 7(జనంసాక్షి):** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గంగారం సెక్టార్ గంగారం జిబి లెవెల్ లో సంపత్ నగర్ అంగన్వాడి సెంటర్ నందు గురువారం శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమా లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కేఎం తార హాజరై తల్లిపాల విశిష్టతను వివరించారు. తల్లులకు తల్లిపాలు వలన కలుగు లాభాలు, ముర్రిపాలు ప్రాముఖ్యత, అలాగే బాల్య వివాహాల వలన నష్టాలు గురించి తల్లులకు కలిగించారు.

## ఉధృతంగా పొంగి పొర్లుతున్న బుగ్గ వాగు



**కామేపల్లి,ఆగష్టు 7 (జనంసాక్షి):** మండలంలోని కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి బండిపాడు గ్రామం వద్ద ఉన్న బుగ్గ వాగు బిడ్జిపై వర్షపు నీరు పొంగి ప్రవహించడంతో గురువారం ఉదయం నుంచి రాకపోక లు నిలిచిపోయాయి.గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహించడంతో కొత్త లింగాల డోర్నకల్ ప్రధాన రహదారి రాకపోకలు నిలిచిపోయాయి.ప్రజలకు ప్రయాణం చేయుటకు తీవ్ర ఇబ్బంది కలిగించింది గురువారం ఉదయం నాలుగు అడుగుల మేరకు నీరు బిడ్జిపై ప్రవహించడంతో పోలీసులు,అధికారులు, పంచాయతీ సిబ్బందితో వాగువద్ద కాపలా ఉంచారు కామేపల్లి ఎస్ఐ బి సాయి కుమార్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది. అంజి మండల తాసిల్దార్ సిహెచ్ సుధాకర్.ఎంపీడీవో జి రవీందర్. గ్రామపంచాయతీ మల్టీపర్పస్ యూనియన్ మండల అధ్యక్షుడు మేకల మల్లికార్జున రావు తదితరులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని పరిస్థితి సమీక్షిస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు ప్రయాణికులకు వారి గమ్య స్థలాన్ని చేరుకునేటట్టు వేరే మార్గాన్ని మళ్ళించారు మాజీ సర్పంచ్ లకావత్ బీమా నాయక్.లంబాడి హక్కుల పోరాట సమితి గోవిందాల గ్రామ అధ్యక్షుడు లాకావత్ రాందాస్ నాయక్ హట్కర్ రాంబాబు బానోత్ దేవిలాల్ నాయక్ రామ్ చందర్,ఆలోత్ రాము ఉన్నారు.

### సాంప్రదాయ యూరియా

## వద్దు నానో యూరియా ముద్దు



**కామేపల్లి,ఆగష్టు 7 (జనంసాక్షి):** మండలంలోని గరిడేపల్లి గ్రామంలో ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో స్ప్రియర్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల వ్యవసాయ అధికారిణి తారదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థం 30 నుండి 40శాతం కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85శాతం వరకు నత్రజని వినియోగ సామర్థం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని ఆమె సూచించారు.నానో యూరియా,నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని ,ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ఉష. రైతులు బోడ రాజేష్,రాంజీ.నాను ఇతర రైతులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం

- మండల వైద్య అధికారి డాక్టర్ శిరీష



**కామేపల్లి,ఆగష్టు 7 (జనంసాక్షి) :** కామేపల్లి మండల పరిధిలోని ఆశ్రమ పాఠశాల బాలికల వసతి గృహమును కామేపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష వైద్య సిబ్బందులు కలిసి సందర్శించి పిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న పిల్లలకు ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగినది.మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ రక్తహీనత,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన మంచినీరు త్రాగుట, కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా తలుపులకు కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయుట మంచిదని సూచనలు సలహాలు ఇచ్చారు వేడివేడి ఆరు పదార్థాలను తీసుకొనుట ఆహార పదార్థాలపై ఈగలు దోమలు వాల్ల కొండ చర్యలు తీసుకోవాలని డ్రైనేజీ సిస్టం మెరుగుపరచాలని హాస్టల్ వార్డెన్‌కి తెలియజేయడం జరిగినది .

### కామేపల్లిలో విద్యార్థులకు

## వాటర్ బాటిల్లు,సబ్బులు పంపిణీ



**కామేపల్లి,ఆగష్టు 7 (జనంసాక్షి ):** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు వాటర్ బాటిల్లు, సబ్బులు,కోల్గేట్ పేస్టులను గురువారం పంపిణీ చేశారు.5-10 సంవత్సరాల విద్యార్థులకు మంచినీరు,పరిశుభ్రత,మరుగుదొడ్డి,హైజీన్ పెంచేందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు.ఈ ప్రోగ్రామ్ను ఒంటరియో టీచర్స్ ఫెడరేషన్- ఇంటర్నేషనల్ అసిస్టెన్స్ కమిటీ, కెనడా వారి ఆర్థిక సహకారంతో నిర్వహించారు.ఈ సందర్భంగా చార్డు సంస్థ చైర్మన్ సామల బాబు విద్యార్థుల హైజిన్ మెయింటెనెన్స్, శుభ్రమైన దుస్తులతో పాఠశాలకు రావడం కొరకు సంసిద్ధత వంటి అంశాలను వివరించారు.చార్డ్ వైస్ చైర్మన్ గుడిచుట్ల రామనాథం, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు యశోద,ప్రముఖ సామాజికవేత్త,జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్,ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జర్పుల రవీందర్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం విజయవంతం చేయండి



**దమ్మపేట ఆగష్టు 7 (జనంసాక్షి):** ప్రపంచ ఆదివాసి దినోత్సవం (ఆగస్టు9) సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆదివాసి జండా ఎగరవేసి జాతి ఐక్యతను చాటాలని ప్రపంచ వ్యాప్తంగా జరిగే ఈ ఆదివాసీ దినోత్సవానికి గ్రామ గ్రామాన నిర్వహించి పండగలా చేయాలని ఆదివాసి దినోత్సవానికి ప్రభుత్వం సెలవు ప్రకటించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి దినోత్సవం నిర్వహించుటకు నిధులు మంజూరు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లం రామారావు దొర,ఆదివాసి నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్,ఈ రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో ఆదివాసి సీనియర్ నాయకులు వాడే భద్రం,తాటి చందర్రావు,గుళ్ల రాంబాబు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటికి తాగునీరు

## అందించేలా చర్యలు చేపడుతున్నాం



**పినపాక, ఆగస్టు 07(జనంసాక్షి):** పినపాక మండలంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం ఆయన పినపాక మండలం సీతంపేట గ్రామంలో సెక్రెటరీ అశోక్ తో కలిసి పరిశీలించారు. బెస్త గూడెం గ్రామంలో గతంలో భగీరథ కనెక్షన్ లేకపోవడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సహకారంతో నివేదిక తయారు చేశామని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో ఆ గ్రామానికి తాగునీరు అందిస్తామని తెలియజేశారు. మిషన్ భగీరథ నీటిని వృథా చేయవద్దని, కచ్చితంగా నీరు వృధా కాకుండా నల్లాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు సురక్షితమని కచ్చితంగా వాటిని త్రాగవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### కల్లూరు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి

## కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహణ



**కల్లూరు ఆగష్టు 07(జనంసాక్షి) :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని చంద్రుపట్లలో గల2వ 5వ అంగన్వాడి కేంద్రాలలో ఐసీడీఎస్ ఏ సి డి పి ఓ రత్తమ్మ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా సీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, ముర్రు పాలు తాగటం వలన బిడ్డకు వ్యాధిని నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించడం వల్ల జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని బాలింతలకు ,గర్భిణీలకు అవగాహన కల్పించి పలు సూచనలు సలహాలు అందించారు . తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేపట్టినట్లు తెలిపారు. పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ



**కనగల్లు, ఆగస్టు 7 (జనంసాక్షి) :** మండలంలోని రేగట్టే ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు అమ్మ ఆదర్శ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు దొమ్మాటి స్వాతి శ్రీనివాసులు తమ సొంత ఖర్చులతో గుర్తింపు కార్డులను తయారు చేయించి గురువారం పాఠశాల ఉపాధ్యాయులకు అందజేయగా ఇన్చార్జి ఎంపీడీవో కే సుమలత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు, పాఠశాలలోని మౌలిక సదుపాయాలను కల్పించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. సొంత ఖర్చులు వెచ్చించి విద్యార్థులకు మంచి ఉద్దేశంతో గుర్తింపు కార్డు ఇవ్వడానికి ముందుకు వచ్చిన దొమ్మేటి శీను ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,జాన్ ఖాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ ఎర్రోళ్ల సురేష్, పాండు, సిరగ మల్ల రూకేష్,రోడ్డ అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సోదర సోదరీమణుల**

## అనుబంధానికి ప్రతీక రాఖీ



**కొండమల్లేపల్లి, ఆగస్టు 7 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం రాఖీ పండుగ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో రాఖీ పౌర్ణమిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆడపిల్లలు మగ పిల్లలకు రాఖీలు కట్టి తిలకం దిద్ది ఒకరికొకరు రాఖీలు కట్టుకుని, స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ యొక్క ప్రాముఖ్యతను సోదరసోదరీమణుల అనుబంధాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. చినముత్యాలు విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. అనంతరం కొందరు విద్యార్థులు రాఖీ వేడుకలు జరుపుకుంటూ దేశభక్తిని చాటుకున్నారు నీకు నేను రక్ష, నాకు నీవు రక్ష, మనందరం దేశానికి రక్ష అని నినాదాలు చేశారు. మరికొందరు విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని ఒకరికొకరు ఆరోగ్యంగా ఉండాలని చదువులోనూ ఆటల్లోనూ ముందంజలో ఉండాలని కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, విమల పాల్గొన్నారు.

**ఆరోగ్యవంతమైన**

## సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదం



**మిర్యాలగూడ, ఆగస్టు 7 (జనంసాక్షి) :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని ప్రముఖ సీనియర్ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ అంజయ్య అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని శిరీష ఆసుపత్రిలో డాక్టర్ అంజయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజయ్య మాట్లాడుతూ శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయసు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. తల్లి పాలు బిడ్డ మానసిక శారీరకంగా ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని డాక్టర్ అంజయ్య పేర్కొన్నారు. అనంతరం గర్భిణీలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష వైద్య బృందం పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో సాగు న్యాయయాత్ర కార్యక్రమం నిర్వహించిన అధికారులు



**మిర్యాలగూడ, ఆగస్టు 7 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషనర్ ఆధ్వర్యంలో భూహక్కులు వ్యవసాయ చట్టాల్లో నిపుణులైన సునీల్ నేతృత్వంలో సాగు న్యాయా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని రైతు వేదిక వద్ద, రైతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ భూమి సునీల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశాన్ని లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో “రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం” అనే నినాదం తో భూమి సునీల్ తీసుకొని వెళున్నారు.ఈ సమావేశంలో హరి వెంకట ప్రసాద్ ఓఎస్డీ (రైతు కమిషన్ చైర్మన్, గున్న రాజేందర్ రెడ్డి, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ లీఫ్స్ సంస్థ ప్రతినిధులు / న్యాయవాదులు: అభిలాష్ ,జీవన్ ,మల్లేశ్, ప్రవీణ్, సందీపు ఈ సందర్భంగా భూమి సునీల్ రైతులతో 6 కీలక అంశాలపై చర్చించారు: భూమి సమస్యలు విత్తనం,సాగునీటి సమస్యలు,పంట రుణాలు,పంటల బీమా మార్కెట్ సంబంధిత సమస్యలు మొదలగువాటిపై ఉన్న చట్టపరమైన వివరాలను సూటిగా, స్పష్టంగా అందించారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సురేష్, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ , వేములపల్లి వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ మండల అడవిదేవులపల్లి మండల అధికారి సరిత, మరియు వ్యవసాయ విస్తరణాధికారులు అఫ్రీన్ గోపి రమేష్ సైదులు ప్రియాంక లావణ్య నితిన్, మండలంలోని రైతులు ముదిరెడ్డి నర్సిరెడ్డి కిసాన్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు జోహార్ బిక్షమాచారి వెంకన్న సేవియా శ్రీనివాస్ మధు, పాండు, రామ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, మిర్యాలగూడ, వేములపల్లి,దామరచర్ల, మండలాల ఆదర్శ రైతులందరూ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

- **పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం**
- **తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి**



**మాడ్గులపల్లి ఆగస్టు 07 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం విశేష కృషి చేస్తుందని తోపుచర్ల గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి అన్నారు. మాడ్గుల పల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన వేముల రాములు, కేసాని రాములు, గున్ రెడ్డి ప్రమీల, ఎరెడ్ల సీతమ్మ,ఇటీవలఅనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి సహకారంతో ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి –బిఎల్ఆర్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి –సీఎంఆర్ఎఫ్ నుండి వేముల రాములుకు రూ. 44,000, కేసాని రాములుకు రూ. 22,000 , గున్ రెడ్డి ప్రమీలకు రూ.60,000 ,ఎరెడ్ల సీతమ్మకు రూ.16,000 మంజూరు చేయించారు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గౌని నిరంజన్,చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం సామాన్య మధ్య తరగతి ప్రజలకు వైద్య ఖర్చులకు అత్యవసర సర్జరీలకు ఎల్ఓసిలు అందించి ప్రాణలను కాపాడుతూ కోట్లాది రూపాయలను సహాయంగా అందజేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గౌని నిరంజన్,సీనియర్ నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, వల్లపుదాసు జనార్ధన్, వేముల లక్ష్మణ్,బొమ్మపాలెం రవి,కొండపల్లి జోజి, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ బ్యూరో, (జనంసాక్షి):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి సందేశం కోసం ఆయా శాఖలు వారి ప్రగతికి సంబంధించిన నివేదికలను తక్షణమే ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం వేడుకలను కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ఆగస్టు 15 న ఉదయం 9 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మొదలవుతాయని, ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ, వందన స్వీకరణ, సందేశం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, స్టాల్స్ తదితరాలు ఉంటాయని తెలిపారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయా శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించే విధంగా పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ కై ఏర్పాట్లు చేయాలన్నారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే అతిథులు, ప్రజలకు, విద్యార్థులకు అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డీఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## 5వ మండల మహాసభను జయప్రదం చెయ్యండి

- **సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం**



**మునగాల, ఆగస్టు 7(జనంసాక్షి):** భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధ) 5వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధ) 5వ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రిలు సెంట్రింగ్, రాడ్ బెండింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిషన్, మార్బుల్స్, టైల్స్, మట్టి పని, ఇటుక బట్టి కార్మికులు తదితర 54 రకాల వృత్తుల కార్మికులు పనిచేస్తున్నారని, సంక్షేమ బోర్డు వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో వారికి తెలియజేస్తూ కార్మికులు వారి హక్కుల కొరకు పోరాడి సాధించుకున్న చట్టాలను, నేడు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ వలన కార్మిక వర్గానికి ఏ విధంగా నష్టం జరుగుతున్నదో తెలియజేస్తూ కార్మికులను ఐక్యపరుస్తూ ఆగస్ట్ 18న జరుగుతున్న మునగాల మండల 5వ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సహాయ కార్యదర్శి అల్లి నాగరాజు, షేక్ జాన్ పాషా, లింగయ్య పాల్గొన్నారు.

### ముల్కల కాల్వ మేజర్ కాలువలో

## పడి జూనియర్ అసిస్టెంట్ మృతి



**మిర్యాలగూడ,ఆగస్టు 07,(జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు ములకల కాల్వ మేజర్ కాలువలో పడి జూనియర్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని యాద్గార్ పల్లి శివారులో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన షేక్ అమీర్ అలీ (44) దేవరకొండ ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుండగా, గురువారం స్నేహితుడు నాగులు మీరాతో కలిసి యాద్గారి పల్లి శివారులోని ములకల కాల్వ మేజర్ వద్దకు సరదాగా వెళ్లారని, ప్రమాదవశాత్తు అమీర్ అలీ కాలుజారి కాలువలో పడిపోయాడని ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చనిపోయినట్లు తెలిపారు. మృతిని భార్య ఆసియా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రూరల్ పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇంటర్ చదువుతున్న కుమారుడు, బీటెక్ చదువుతున్న కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

## కోదాడలో మహిళ ఉరి వేసుకొని అనుమానస్పద మృతి



**కోదాడ, ఆగస్టు 7 (జనంసాక్షి):** కోదాడ పట్టణంలో ఉన్న చెరువు కట్ట బజార్‌లో ఉరి వేసుకొని ఒక మహిళ మృతి చెందింది. ఉప్పతల లక్ష్మీ అనే ఒక మహిళకు ఒక పాప, ఒక బాబు భర్త శ్రీను ఉన్నారు. ఈ నేపథ్యంలో భర్త శ్రీను భార్య లక్ష్మీని వేదిస్తూ ఉండేవాడని, శ్రీనుకి ఎన్ని సార్లు చెప్పినా వినకుండా లక్ష్మీని చిత్ర హింసలకు గురి చేసేవాడని, ఈ క్రమంలోనే రాత్రి సమయంలో లక్ష్మీని హత్య చేసి ఆత్మహత్యగా ఉరివేసుకున్నట్టు భర్త శ్రీను చిత్రీకరిస్తున్నారని బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు విచారణ చేసి శ్రీనుకు తగిన శిక్ష వేయాలంటూ కోరారు సంఘటన స్థలానికి చేరుకున్న కోదాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## తుక్కాపూర్‌లో కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు



**భువనగిరి రూరల్, ఆగష్టు 7(జనంసాక్షి) :** భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పుట్ట శివకుమార్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కూతురు కుంభం కీర్తి రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులు గా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ పాల్గొని ప్రభుత్వ ఉన్నత పాంశాలలో విద్యార్థులకు టై , బెల్ట్, ఐడి కార్డ్,లు మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని ఆమె పుట్టినరోజు సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వరుణ్ గౌడ్ మండల అధ్యక్షురాలు కళ్లెం పద్మ వలిగొండ మండల వైస్ ప్రెసిడెంట్ మనోజ్ టౌన్ అధ్యక్షులు లింగ స్వామి, చింటూ, మనీ, ఉమేష్, ప్రశాంత్, పాల్గొన్నారు.

### ఘనంగా ముదిరాజ్ మహాసభ

## జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు ఆగస్టు 07 (జనంసాక్షి) :** ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి జన్మదిన వేడుకలు గుర్రంపోడు మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. మండల పాత్రికేయుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న ఆయన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త నాగరాజు, ముష్టిపల్లి లింగస్వామి, ఐతరాజు నాగరాజు, పోలేపల్లి శేఖర్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ టాస్క్ ఫోర్స్ సమావేశం



**రామన్నపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** ఈ నెల 11న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రామన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి నులి పురుగుల నివారణ దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై వైద్య అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో డాక్టర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ 1- 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు ఈ నెల 11 న అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాల, కళాశాల లోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రను భోజనము అనంతరము వేస్తామని తెలిపారు. ఏదైనా ఇతర కారణాల చేత మాత్రలు వేసుకొని పిల్లలకు చివరి విడత ఫాలో-అప్ గా ఈనెల 18న అందిస్తామని తెలిపారు. ఈ సమావేశములో ఎంపీడీవో రాములు, సిడిపిఓ వెంకట రమణ, మండల వైద్య అధికారిడా. అశ్విని కుమార్, ఎంపీ ఓ రౌవుఫ్ అలీ , ఆర్ ఐ శోభా, సి హెచ్ ఓ చంద్రకళ , హెచ్ ఈ ఓ గోపాల్ , ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

### ఆడపిల్లలకు రక్షణగా

## పోలీసు వ్యవస్థ ముందు ఉంటుంది




**రామన్నపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** విద్యార్థినులపై ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, విద్యార్థులు స్నేహభావంతో ముందుకు పోవాలని స్థానిక ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినులు స్థానిక ఎస్సై, పోలీస్ స్టేషన్ సిబ్బందికి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్షణగా పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా ముందు ఉంటుందని, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆడపిల్లలు ధైర్యంగా అన్ని రంగాల్లో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రాము, శ్రీను, సంతోష్, నవదీప్, కార్తీక్, అక్షిత, అలేఖ్య, తేజశ్రీ, హారిక, అనుప్రియ, శ్రేష్ఠ, శివాని పాల్గొన్నారు.

### గీత కార్మికులు రక్ష

## కిట్లను సద్వినియోగం చేసుకోవాలి



**చౌటుప్పల్ ఆగస్టు 7 (జనంసాక్షి) :** కల్లు గీత కార్మికులు రక్ష కిట్లను సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సర్కిల్ ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్ అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర తాటి టాపర్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రక్ష కిట్లను గురువారం ఎస్. లింగోటం గ్రామంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో,ఎక్సైజ్ ఎస్సైలు శివకృష్ణ,శంకర్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, వెల్గ రాజశేఖర్ రెడ్డి, గుండు మల్లయ్య, మోగుదాల రమేష్, ఎర్ర జంగయ్య గౌడ్, బొడిగె ఆనంద్ గౌడ్ చేవెళ్లి శివకృష్ణ, కుర్నాల వెంకటేశం, ఎర్ర విక్రమ్ గౌడ్, గంగాపురం గంగాధర్ గౌడ్, గంగాపురం నరహరి, రాచకొండ నరసింహ గౌడ్, చేగురి దేవేందర్,దేశగోని రమేష్ యాదవ్,పాలమాకుల నరసింహ, మదగోని శేఖర్, జాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

### కలశ స్థాపనతో ప్రారంభమైన

## సంతోషిమాత జన్మదిన వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషి మాత దేవాలయంలో అమ్మవారి జన్మదిన వేడుకల్లో భాగంగా మొదటి రోజు గురువారం కలశ స్థాపనతో పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా మండపంపై గణపతి పూజ పుణ్యాహవాచనం, మంటపరాధన, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ నిర్వహించారు. ప్రత్యేకంగా జన్మదిన వేడుకల సందర్భంగా రుద్రహోమం, లలిత హోమం నిర్వహించారు. అనంతరం ఇరువంటి శివరామకృష్ణ శర్మ మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నేడు ప్రత్యేకంగా వరలక్ష్మి వ్రతంతో పాటు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, గోపూజ, పవళింపు సేవ, లలిత రుద్ర హోమం కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, లక్ష్మి, దేవాలయ సహాయ అర్చకులు భట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాలను

## పరిశీలన చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**చింతలపాలెం(జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రం మరియు దొండపాడు గ్రామములలో సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి గోగుల శ్రీధర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి శశాంక్ తో కలిసి ఎరువుల దుకాణాలను పరిశీలించటం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో 8000 యూరియ 20,000 కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయ్ అని చెప్పటం జరిగింది,అలాగే రైతులు కూడా నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలని సూచించటం జరిగింది,అలాగే రైతు అందరు కూడా సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటల సాగు చేసుకోవాలని చెప్పటం జరిగింది. డీలర్లు ని ఉద్దేశిస్తూ అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలని, ధరకి ఎరువులు అమ్మాలని ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని ఆదేశించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారితో మండల వ్యవసాయ అధికారి మరియు డీలర్లు పాల్గొనటం జరిగింది.

## సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను పారదోలాలి




**ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ నేరేడుచర్ల( జనంసాక్షి ) :** సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను పారదొరాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి. వెంకట్ రమణ అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయము, శాస్త్రీయ దృక్పథం పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు విధిగా శాస్త్రీయ దృక్పథం,మానవతా,సంస్కరణ, అభిలాష, ప్రశ్నించే తత్వము అలవర్చుకోవాలని సూచించారు. తెలంగాణ విద్య వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్లు మాట్లాడుతూ మంత్రాలు, తంత్రాలు, బాణామతి, చేతబడి తదితర మూఢనమ్మకాలను విశ్వసించొద్దన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ స్వాతంత్రోద్యమం ఆశయాలను రాజ్యాంగ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి పౌరుడు ముందుకు సాగాలని కోరారు. సమ భావంతో పరస్పర గౌరవంతో జీవించే సమాజాన్ని స్థాపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రణతి, కేఎల్ నరసింహారావు, శ్రీనివాసులు,నరసింహ చారి,గణేష్, వీరు, ప్రసాద్, వెన్నెల, అపర్ణ, వీరేష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా జనవిజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై ఆటపాటలతో విద్యార్థులను అలరింపజేశారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో వృక్షాబంధన్



**నేరేడుచర్ల(జనంసాక్షి) :** న్యూస్. పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా "వృక్షాబంధన్"వేడుకను ఘనంగా నిర్వహించారు పాఠశాలలోని "తల్లిచెట్టు"కు రాఖీకట్టి ప్రకృతిపట్ల ఆత్మీయకృతజ్ఞత,అనుబంధం,సోదర భావాన్నిచాటారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ "వృక్షో రక్షతి రక్షితః"వృక్షజాతి సంరక్షణ మానవాళిమనుగడకు అత్యంత ఆవశ్యకమని భూతాపం, ప్రకృతి విపత్తులు నివారించుటకు మొక్కలు నాటి వృక్షాలని సంరక్షిస్తూ పచ్చదనం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని భావితరాలకు అందించే విలువైనకానుక,ఆస్తి అదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిజెఆర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ కత్తి కోటయ్య పాఠశాల "ఎకో క్లబ్" యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు. పి. వీరబాబు,ఎం సైదులు,రషీద్, జానకి, రాములు, శౌరి ,కె.వి.ఆర్ అన్నపూర్ణ, ఎన్ ఎన్ రావు, మాధవి, నాగమణి, అఫ్రూన్, ఎన్ వి .భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, యాదగిరి, రామ్మూర్తి, బాలు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు ,నాగేష్, లాల్ సరస్వతి ,వినోద్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై శిక్షణ కార్యక్రమం



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల,పాలకీడు మండల ఉపాధ్యాయులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ పున్న నాగిని మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా రెండు మండలాలలోని 54 పాఠశాలలు,8569 మంది పాఠశాల పిల్లలు,38 అంగన్వాడీలలోని 1135 మంది పిల్లలు అందరికీ మధ్యాహ్న బోజన అనంతరం2 నుండి 19 సం.ల పిల్లకు 400 మిల్లీ గ్రాముల (ఎంజి) 1 మాత్ర ఈ మాత్రలు వేయవలసిందిగా ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ, సల్వాది శ్రీనివాస్,సూపర్ వైజర్ ధనమ్మ, ఎంఈఓ, ఉపాధ్యాయుల , పాల్గొన్నారు.

### చిన్న నాటి నుండే పర్యావరణ

## పరిరక్షణపై అవగాహన కల్పించాలి



**చౌటుప్పల్ ఆగస్టు 7 (జనంసాక్షి) :** చిన్న నాటి నుండే విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం అన్నారు. పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు ఆర్టీసీ బస్సు స్టేషన్ ప్రాంగణంలో మొక్కలను నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో చిన్ననాటి నుంచే పర్యావరణం పట్ల ప్రేమను కలిగించడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, ట్రినిటీ విద్య సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపల్ , డైరెక్టర్ ఉజ్జీని మంజుల పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**తుంగతుర్తి ఆగస్టు 7 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ల వెంకన్న ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు దీంతో వారి ఇద్దరు ఆడపిల్లలు తల్లి తండ్రి చనిపోయి ఆనాథలుగా మారడంతో వారికీ అంబేద్కర్ యువజన సంఘం తరుపున 5400 రూపాయాలు 50బియ్యం అందజేశారు ..ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్ సాయిబాబు శ్రీనివాస్ అజిత్ మనోజ్ శివాజీ శరత్ మనోజ్ మహేష్ పాల్గొన్నారు.

## జాతీయ నూతన అక్షరాస్యత కార్యక్రమంపై జిల్లా స్థాయి శిక్షణ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉల్లాస్ -జాతీయ నూతన అక్షరాస్యత కార్యక్రమంపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంను మండలస్థాయి ఆర్పీలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2లో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోర్స్ కోఆర్డినేటర్ వై.రాంబాబు ప్రారంభిస్తూ జిల్లాలో గుర్తించబడిన 32 వేల మంది నిరక్షరాస్యులని అక్షరాసులుగా మార్చడం కోసం ఉద్దేశించిన ఉల్లాస్- జాతీయ అక్షరాస్యత కార్యక్రమంను విజయవంతం చేయాలని అన్నారు. మన చుట్టూ ఉన్న నిరక్షరాస్యులను అక్షరాసులుగా చేయుటలో సహాయపడాలని , గ్రామీణ స్థాయి వాలంటీర్ టీచర్లకు బలమైన శిక్షణను అందించగలిగితే అభ్యాసకులు ఉత్తేజంగా నేర్చుకుంటారని తెలిపారు.ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఉదయశ్రీ మాట్లాడుతూ శిక్షణను క్రమశిక్షణతో వింటే మళ్లీ మండల స్థాయిలో శిక్షణను ఇవ్వడానికి చాలా సులువుగా ఉంటుందని అన్నారు.అక్కడ నుంచి గ్రామ స్థాయికి కచ్చితంగా సమాచారం చేరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ఏ.శీనయ్య, ఓపెన్ స్కూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాధవి పాల్గొని ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పరీక్షల విధానముపై శిక్షణను ఇవ్వడం జరిగింది. నిరక్షరాస్య అభ్యాసకులు అక్షరాస్యత పొందిన తర్వాత ఓపెన్ స్కూల్ లో జాయిన్ అయ్యేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ అంకతి వెంకన్న, దామల్ల కోటేశ్వరరావు, చెవుగాని వెంకయ్య ,కట్ట కృష్ణయ్య పాల్గొన్నారు.

## చిట్యాలలో 11న జరిగే సదస్సును జయప్రదం చేయండి

- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్ మాదిగ**



**రామన్నపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న చిట్యాలలో నిర్వహించే పెన్షన్ దార్ల మహా సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల గాను వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు 4000 లకు పెంచుతామని, వికలాంగులకు 6000 రూపాయలు, నరాలు చచ్చుబడి లేవలేనటువంటి వికలాంగులకు 15000 పెన్షన్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడుస్తున్న వారి పెన్షన్ గురించి మాట్లాడడం లేదని గుర్తు చేశారు.చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 11వ తేదీన చిట్యాల మండలం బి.ఎన్.రెడ్డి ఫంక్షన్ హాల్ లో నకిరేకల్, మునుగోడు ఉభయ నియోజకవర్గాల సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. కావున ప్రతి గ్రామము నుండి కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ పెన్షన్ సాధించుకునే ఉద్యమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పెన్షన్ దారుల పెన్షన్ పెరిగేంతవరకు కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులకు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పూర్తి బాధ్యత తీసుకొని అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈర్లపెల్లి మల్లయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, సీనియర్ నాయకులు మేడి శంకరయ్య మాదిగ, గ్యార కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ సింగపంగా నరసింహ మాదిగ కర్రే శ్రీను, మంకాల శ్రీను మాదిగ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మాడ్గులపల్లి, ఆగస్టు 07( జనంసాక్షి):** కార్యకర్తలే భారత రాష్ట్ర సమితి కి బలం బలగామని మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.గురువారం మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల నాయకులు మోదుగు సత్తిరెడ్డి , కొండా యల్లయ్య మోదుగు జైపాల్ రెడ్డి లు ఇటివల ఆనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతుండగా స్థానిక నాయకుల ద్వారావిషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చిరుమర్తి గ్రామానికి చేరుకొని కార్యకర్తల ఇండ్లలోకి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,నాయకులు కూరెళ్ళవెంకటాచారి,నక్కసైదులు,నాగాచారి, తండు మహేష్,లింగరాజు,జబ్బార్,నాతల కరుణాకర్ రెడ్డి,పొరెడ్డి నాగిరెడ్డి,అవిరెండ్ల వెంకన్న,గుమ్మరి సందీప్,కొండా భరత్, నక్కల ఉపేందర్,మల్లోజు చంద్రమౌళి,వడ్డీ ఉపేందర్, రామకృష్ణ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల పండుగ

- **గ్రామ దేవతలకు మొక్కలు చెల్లించుకున్న ఆమనగల్లు, రావులపెంట గ్రామప్రజలు**





**వేములపల్లి, ఆగస్టు 07( జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా భావించి గ్రామీణ ప్రజలు కుల మతాలకు అతీతంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల పండుగను గురువారం వేములపల్లి మండలంలోని ఆవనగల్లు, రావులపెంట, గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకొని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అలంకరించిన బోనాలను ముత్యాలమ్మ తల్లికి సమర్పించి తమ మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా వనభోజనాలకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని ఆమనగల్లు గ్రామంలో బోనాల జాతర సందర్భంగా నిర్వహించిన ముత్యాలమ్మ బండ్ల అలంకరణ పోటీలలో నిర్వహించి టివిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ముమ్మరంగా సాగుతున్న

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాట్లు



**గుర్రంపోడు ఆగస్టు 07 (జనంసాక్షి) :** నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని గౌడ సంఘం అధ్యక్షులు అయితగోని వెంకటేశం గౌడ అన్నారు. ఈ నెల 18న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉండగా ఏర్పాట్లు దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు అయితగోని వెంకటేశం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గౌడ సంఘం నాయకులు ముందు కొచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆయన అన్నారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడవాలన్నదే తమ అభిమతని ఆయన అన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



**మిర్యాలగూడ ఆగస్టు 7 (జనంసాక్షి) :** ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అనేది కొంతమందికే సాధ్యపడుతుంది. సమాజంలో అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు. ఆనాడు ఎన్ని కల్లో తిమ్మాపురం గ్రామంలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుతం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గ్రామానికి చెందిన స్వాతికి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వమని తప్పకుండా మీకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా గురువారం నాడు స్వాతి ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల్లో నాకు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు హామీ నెరవేర్చినందుకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు అని,నియోజకవర్గానికి ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం మాలాంటి పేద ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దానవత్ కిషన్ నాయక్,కోట ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

### మధిర మండలంలో

## పర్యటించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల



**మధిర, ఆగస్టు 7 (జనంసాక్షి:** మధిర మండలంలో గురువారం మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పర్యటించి పలు శుభకార్యాలకు, పలు కుటుంబాల పరామర్శలకు హాజరయ్యారు. మొదటిగా అత్కూరు గ్రామంలో పెక్కిలి పుల్లయ్య కుమార్తె ప్రధానం కార్యక్రమానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం నాగవరప్పాడు గ్రామంలో తోక సుబ్బయ్య సతీమణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం మర్లపాడు గ్రామంలో కటికల ఇంద్రావతి ఇటీవల మరణించగా వారి దశ దిన ఖర్మకు హాజరై వారి చిత్రపటానికి పూల మాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ అప్పారావు, ఆళ్ల నాగబాబు, కందుకూరి నాగబాబు, కోటేశ్వరరావు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు భవనాలకు శంకుస్థాపన



**మధిర, ఆగస్టు 7 (జనంసాక్షి):** మధిర పట్టణం పాత కోర్టు స్థలంలో రూ.24 కోట్లతో నిర్మిస్తున్న కోర్టు భవన నిర్మాణానికి రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం అధ్యక్షులు ఖమ్మం జిల్లా జడ్జి జి రాజగోపాల్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సబ్ కోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత,అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు. పాల్గొన్నారు.

# చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి





**పెన్ పహాడ్, ఆగస్టు 07 (జనంసాక్షి) :** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 1,3 అంగన్వాడి కేంద్రాలను, అనంతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శ్రీనివాస్ రెడ్డి సభ్యులు రంగినేని శారద, మూలకుంట భారతి, ఓరుగంటి ఆనంద్, బి. జ్యోతి లతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించి, ఆసుపత్రిలోని ఆపరేషన్ గది, ఇన్ పేషెంట్ రూమ్, ల్యాబ్ ఫార్మసీ స్టోర్ రూమ్ లను తనిఖీ చేశారు. అవసరమైన మందులు సరిపడా ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలతో వచ్చిన బాధితులను సౌకర్యాల గురించి సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లను సందర్శించి, వండిన వంటలను, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనమును, పౌష్టికాహారమును చిన్నారులకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అందించాలని సూచించారు. చిన్నారులను పలకరించి వారు ఎత్తుకు అనుగుణంగా బరువు ఉన్నారా అని అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. సరఫరా అవుతున్న గుడ్ల నాణ్యతను పరిశీలించారు. ఉండాల్సిన పరిమితి కన్నా చిన్నగా వచ్చిన గుడ్లను వెంటనే వాపస్ పంపాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా విద్యాధికారి అశోక్, మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, మండల విద్యాధికారి నకిరేకంటి రవి, వైద్య ఆరోగ్య సిబ్బంది, అనంతారం జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ కొండ మల్లారెడ్డి, ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్లు సిబ్బందిపాల్గొన్నారు.

## ప్రజా సేవలో మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్

- పంచాయతీ నిధులు లేవన్న గ్రామ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్
- సొంత నిధులతో బాగు చేయిస్తున్న జక్కల భాస్కర్



**గుర్రంపోడు ఆగస్టు 07 (జనంసాక్షి) :** గుర్రంపోడ్ మండలం తెరాటి గూడెంలో ప్రజలకు నీటిని సరఫరా చేసే బోరు బావి కరాబై 3 రోజులు గడుస్తున్న అధికారులు పంచాయతీలో నిధులు లెవ్వన్న సాకుతో పట్టించుకున్న పాపాన పోలేదు.స్థానిక ప్రజలు గ్రామ కార్యదర్శి,స్పెషల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లినా, పంచాయతీలో నిధుల కొరత ఉందని,దాతల్ని ఎవర్ని అడిగినా ముందుకు రావడం లేదని ఆమె తెలపడంతో విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్ స్పందించి సొంత నిధులతో బోరు బావిని బాగు చేయించి, లోపల పడిపోయిన పైపుల్ని బయటికి తీయించి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించారు.ఇదే విషయమై జక్కల భాస్కర్‌ని సంప్రదించగా గ్రామ కార్యదర్శి స్థానిక నాయకులను ఎంతమందిని అడిగినా స్పందించలేదన్న తన దృష్టికి వచ్చిందని,త్వరలో రాఖీ పండుగ ఉండడంతో, ఆడపడుచులు స్వగ్రామానికి వస్తుంటారని నీళ్లు లేక ఇబ్బందులు పడుతారని వెంటనే బోరు బావిని బాగు చేయించానని భాస్కర్ అన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ఖర్చుకు భయపడకుండా మాజీ సర్పంచ్ భాస్కర్ స్పందిస్తారని గ్రామస్తులు పేర్కొనడం విశేషం.

## తిరుమలేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సూర్యాపేట పట్టణంలో ఫిజిక్స్ అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పిండి తిరుమలేష్ ఈ నెల 1న గుండెపోటుతో మరణించారు.ఆయన కుటుంబానికి అండగా సూర్యాపేటలోని ప్రైవేట్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఆర్థిక సహకారం అందించారు. బుధవారం తిరుమలేష్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జె.నరసింహారావు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ కు హెల్త్ కార్డులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.ప్రైవేట్ ఉపాధ్యాయుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అనారోగ్యంతో మరణించిన వారికి రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆర్థిక సహాయం అందించి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్, టిపిటిఎల్ఎఫ్ జిల్లా కోశాధికారి జెఎస్.బాబు, తెలంగాణ ఉపాధ్య సంఘం గార్లపాటి నిరంజన్ రెడ్డి , దుర్వాస్, నజీర్,రాపోలు వెంకటేశ్వర్లు ,అసిఫ్ , జహంగీర్ పాల్గొన్నారు.

### చౌటుప్పల్ ఏసీపీ, సీఐకి

## రాఖీ కట్టిన ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్లు



**చౌటుప్పల్ ఆగస్ట్ 7 (జనంసాక్షి ):** రక్షాబంధన్ ను పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ పల్సం సృజన నేతృత్వంలో గర్ల్స్ కన్వీనర్లు చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్, సీఐ మన్మధ కుమార్, ఎస్సై యాదగిరి లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి పోలీసులు మరింత కృషి చేయాలన్నారు. చిన్నతనంలోనే బాల్య వివాహాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులపై దాడులను అణిచివేయాలని కోరారు. మహిళలపై లైంగిక దాడులు లేని సమాజం కోసం షీ టీం నిజమైన ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు డోనూరు శ్రావణ్, నాయకులు శ్రీవల్లి, అఖిల, అక్షయ, శ్రావ్య, ప్రవీణ్, ఆకాష్, నరేందర్, చందు, ప్రసాద్, వంశీ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పరామర్శి



**మాడ్గులపల్లి, ఆగస్టు 07( జనంసాక్షి):** కార్యకర్తలే భారత రాష్ట్ర సమితికి బలం బలగం అని మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.గురువారం మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల నాయకులు మోదుగు సత్తిరెడ్డి , కొండా యల్లయ్య మోదుగు జైపాల్ రెడ్డి లు ఇటీవల ఆనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతుండగా స్థానిక నాయకుల ద్వారావిషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చిరుమర్తి గ్రామానికి చేరుకొని కార్యకర్తల ఇండ్లలోకి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,నాయకులు కూరెళ్ళవెంకటాచారి, నక్కసైదులు, నాగాచారి, తండు మహేష్,లింగరాజు,జబ్బార్,నాతల కరుణాకర్ రెడ్డి,పొరెడ్డి నాగిరెడ్డి,అవిరెండ్ల వెంకన్న,గుమ్మరి సందీప్,కొండా భరత్,నక్కల ఉపేందర్, మల్లోజు చంద్రమౌళి,వడ్డీ ఉపేందర్, రామకృష్ణ పాల్గొన్నారు.